# మంచినీటి సమస్యల పరిష్కారానికి చర్యలు



విద్యానగర్‌లో చేపట్టనున్న డ్రైనేజీ పైపులైన్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

● ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, జనవరి 4: బస్తీలు, కాలనీల్లో డ్రైనేజీ, మంచినీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. గురువారం అడిక్‌మెట్ డివిజన్ విద్యానగర్, ముషీరాబాద్ డివిజన్ శాస్త్రీనగర్‌లలో రూ. 24 లక్షల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ పైపులైన్ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. విద్యానగర్‌లో పర్యటించిన ఎమ్మెల్యే స్థానిక సమస్యలను వాకబు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ, మంచినీటి పైపు లైన్ పనులను త్వరితగతిన ప్రారంభించడం జరుగుతుందన్నారు. అవసరమైన చోట పైపులైన్ నిర్మాణాలు చేపట్టిన తరువాత రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ కార్పొరేటర్ ఎం.సుప్రియా నవీన్‌గౌడ్, జలమండలి డీజీఎం మోహన్‌రాజ్, మేనేజర్ శివ, బీఆర్‌ఎస్ నాయకులు ముఠా జయసింహ, బి. శ్రీనివాస్‌రెడ్డి, ముచ్చకుర్తి ప్రభాకర్, సురేందర్, శ్రీధర్‌రెడ్డి, కేశపురం అరుణ్, దీన్‌దయాల్‌రెడ్డి, శివముదిరాజ్, భాస్కర్ నేత, ఎయిర్‌టెల్ రాజు, రవియాదవ్, శ్యామ్‌సుందర్, మాధవ్, విజయలక్ష్మి, ప్రేమలతారెడ్డి, అనూరాధ, భాగ్యలక్ష్మి, ఎ.శ్రీనివాస్, మంగ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితకు శుభాకాంక్షలు



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను గురువారం బీఆర్‌ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

– చిక్కడపల్లి, జనవరి 4

## పేద యాదవులను ఆదుకోవాలి

కాచిగూడ, జనవరి 4: జనాభా ప్రాతిపదికన యాదవులకు సీఎం రేవంత్‌రెడ్డి నామినేటెడ్ పదవులు ఇచ్చి, చట్టసభల్లో తగిన ప్రాముఖ్యత కల్పించాలని కాంగ్రెస్ నాయకుడు మహేశ్‌యాదవ్ కోరారు. పేద యాదవుల కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ గురువారం మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు.

## బ్రహ్మకుమారి కేంద్రం అభివృద్ధికి కృషి



ఎమ్మెల్యే దంపతులను సత్కరిస్తున్న బ్రహ్మకుమారీలు

కాచిగూడ, జనవరి 4 : ఆధ్యాత్మికత చింతనతో ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. కాచిగూడలోని బ్రహ్మకుమారి కేంద్రాన్ని గురువారం ఎమ్మెల్యే కాలేరు దంపతులు సందర్శించారు. అనంతరం ఆయన ధ్యాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేటి యువత చేడు వ్యసనాల మార్గంలో పయనిస్తున్నారని, వాటిని రూపుమాపాలంటే ఆధ్యాత్మిక చింతన, వ్యక్తిత్వ వికాసం ద్వారానే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రఖ్యాతిగాంచిన పవిత్రమైన హిందూ ధర్మాన్ని ప్రతి ఒక్కరూ విధిగా కాపాడుకోవాలని ఆయన సూచించారు. భారతదేశం గొప్ప దేశమని, ఏకాగ్రతతోనే మనిషి ఎదైనా సాధించవచ్చునని అన్నారు. అన్ని మతాలకు దేశంలో ఎంతో ఆదరణ ఉందని అన్నారు. బ్రహ్మకుమారి కేంద్రానికి ప్రభుత్వ నిధులను రాబట్టడానికి కృషి చేస్తానని అన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు పటిష్ట చర్యలు

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, జనవరి 4: నియోజవకర్గ వ్యాప్తంగా మౌలిక వసుతుల కల్పనకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. గురువారం గోల్నాక డివిజన్ గోవింద్‌నగర్‌లో రూ.29లక్షల అంచనా వ్యయంతో కొత్తగా ఏర్పాటు చేస్తున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్‌తో కలసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బస్తీ కమిటీ సభ్యులు నర్సింగ్‌యాదవ్, జగ్గుయాదవ్, సురేశ్ గౌడ్, ఆర్‌కే బాబు, రాము, జనార్దన్, లక్ష్మణ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



గోవింద్‌నగర్‌లో కార్పొరేటర్ లావణ్యతో కలసి డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్

## రమేశ్‌రెడ్డికి అభినందనలు



తెలంగాణ ప్రొవిజన్స్ అండ్ లాజిస్టిక్స్ ఐజీ, లంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీగా నియమితులైన రమేశ్‌రెడ్డిని గురువారం ఆయన కార్యాలయంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు గోనె ప్రదీప్‌రావు మార్యాదపూర్వకంగా కలిసి అభినందించి సన్మానించారు.

– కాచిగూడ, జనవరి 4

## ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డికి సత్కారం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అడ్వకేట్ జనరల్‌గా నూతనంగా నియమితులైన ఎ. సుదర్శన్ రెడ్డిని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పలువురు న్యాయవాదులు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి షాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

– కవాడిగూడ, జనవరి 4

**IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD**

**O.S.No.: 842 of 2015**

**Between:**

Sri TeliSatyanarayana & others … Plaintiffs

AND

Sri Bandaru Maheshwar & Ors. … Defendants

**NOTICE**

**To**

**R3**-Kumari B. Vaahila D/o. Bandaru Maheshwar, H.No.1-8-396, 397, & 398, Chikkadpally, Hyderabad.

**R4**-Kumari B. Tejaswi D/o. Bandaru Maheshwar, H.No.1-8-396, 397, & 398, Chikkadpally, Hyderabad.

Take notice that my client, Late Sri Teli Satyanarayana filed a Suit for Specific Performance, to execute and register the sale deed in favour of the plaintiffs vide O.S No. 842 of 2015 pending on the file of the Hon'ble III Additional Chief Judge, City Civil Court. That the Plaintiffs in the above suit have filed an amendment petition vide I. A No. 1689 of 2023 in O.S No. 842 of 2015, to change the Prayer in main Suit, pending on the file of the Hon'ble III Additional Chief Judge, City Civil Court and the same was allowed vide order dated 22.12.2023 in O.S No. 842 of 2015. The above suit has been posted for your appearance on **31.01.2024** at 10.30 am before Hon'ble III Additional Chief Judge, City Civil Court at Hyderabad for filing objections if any, failing which the matter will be decided on merits.

**(BY THE ORDER OF THE COURT)**

**M/s. CHANDRASEN LAW OFFICES**

Advocates

# 3-6-305/8, 1st Floor, Avanthi nagar, Basheerbagh, Hyderabad-29.

Cell: 9000111106

## ఇన్‌స్పెక్టర్‌కు సన్మానం..




అబిడ్స్ ఇన్‌స్పెక్టర్ టి.నరసింహరాజును సత్కరించిన వివిధ డివిజన్లకు చెందిన కార్పొరేటర్లు

అబిడ్స్, జనవరి 4 : ఇటీవల అబిడ్స్ గ్రాండ్ హోటల్‌లో చోటు చేసుకున్న ఘటనలో నిందితులు పది మందిని వెంటనే అరెస్ట్ చేసి కేసును పరిష్కరించిన అబిడ్స్ పోలీసులకు ప్రశంసలు అందుతున్నాయి. ఈ నెల 31వ తేదీన అబిడ్స్ గ్రాండ్ హోటల్‌లో కస్టమర్స్‌పై దాడి జరిగిన విషయం విదితమే. వెంటనే స్పందించిన ఇన్‌స్పెక్టర్ టి నరసింహ రాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు వేగిరం చేయడంతో పాటు సీసీ కెమెరాల ద్వారా కస్టమర్లపై దాడికి దిగిన పది మందిని గుర్తించి వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా విషయం తెలుసుకున్న నగరంలోని వివిధ డివిజన్‌లకు చెందిన జీహెచ్‌ఎంసీ కార్పొరేటర్‌లు అబిడ్స్ పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ నరసింహరాజు, ఎస్‌ఐ మహేందర్‌లను కలిసి సన్మానించడంతో పాటు ప్రత్యేక అభినందనలు తెలిపారు. సంఘటనకు బాధ్యులైన వారిని సకాలంలో అరెస్ట్ చేయడంతో ఉన్నతాధికారుల మన్ననలు అందుకున్న ఇన్‌స్పెక్టర్ నరసింహరాజును ప్రశంసలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా ఓం ప్రకాశ్ భీష్వ మాట్లాడుతూ గ్రాండ్ హోటల్‌లో జరిగిన సంఘటన విషయంలో ఇన్‌స్పెక్టర్ నరసింహరాజు తీసుకున్న చర్యలు ప్రశంసనీయమని కొనియాడారు.

## రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన..




మాధవరావు లేన్‌లో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పావని

చిక్కడపల్లి, జనవరి 4 : రోడ్డు నిర్మాణ పనులను నిర్ణీత కాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్‌కుమార్ అన్నారు. డివిజన్‌లోని మాధవరావు లేన్, జగదాంబ హాస్పిటల్ తదితర ప్రాంతాల్లో కొనసాగుతున్న నూతన వీడీసీసీ రోడ్డు పనులను గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎలాంటి జాప్యం లేకుండా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నగర నాయకుడు ఎ.వినయ్‌కుమార్, నాయకులు నర్సింగ్, ఉమేశ్, భారత్, లక్ష్మణ్ యాదవ్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరె మైసమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేయడం అభినందనీయం



బండ్లగూడ ఆరె మైసమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేయించిన బండ సూరిని నాయకులు ఘనంగా సన్మానించారు. బీఆర్‌ఏ నాయకులు బెజిని శ్రీనివాస్, ఎ నాగేశ్, బాల్ ముకుంద్, బెజిని రవీందర్‌లతో కలిసి బండ సూరిని సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బెజిని శ్రీనివాస్ మాట్లాడుతూ కోట్లాది రూపాయలను ఖర్చు చేసి ఆలయ పునర్నిర్మాణ పనులను చేపట్టి బండ సూరి తన భక్తిని చాటుకున్నారని కొనియాడారు.

– అబిడ్స్, జనవరి 4